19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 26 మార్చి 2025 పేజీలు : 8

### దళితుల కోసం కేంద్ర ప్రభుత్వం

# కేటాయించిన నిధులు ఏవి...?

◆పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :** దళితుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏవి అని పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రశ్నించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితుల గళంగా పార్లమెంట్‌లో మంగళవారం గంభీరంగా మాట్లాడారు. సబ్‌కా వికాస్. అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి? అని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది? మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదు అని పేర్కొన్నారు? భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక

2లో

# శుద్ధజలం అందించడానికే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు

◆సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే 14 కోట్ల నిధులు

◆రాయికల్ మంచినీటి పథకానికి 4.97 కోట్లు

◆నెల రోజుల్లో ప్రజలకు శుద్ధ జలం అందించాలి

◆పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 25 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు 14 కోట్ల నిధులు మంజూరు చేశారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాయికల్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ నీరు అందలేదన్నారు. డబ్బా నుండి వచ్చే నీరు సుమారు 40 కిలోమీటర్లు ఉండగా 20 కిలోమీటర్లు పైగ నీటి సరఫరాతో క్లోరినేషన్ కోల్పోయి వచ్చిన నీరు శుద్ధ జలం ఎలా అవుతుందన్నారు. జగిత్యాల్ నియోజకవర్గ పరిధిలో రాయికల్, బీర్పూర్, జగిత్యాల్ మండలం పోలాస ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం పునరుద్ధరణకు సి పి డబ్ల్యూ ఎస్ నిధుల నుండి రూ. 14 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని అందులో భాగంగానే రాయికల్ ఫిల్టర్ బెడ్ కు రూ. 4.97 కోట్లు నిధులు మంజూరు తో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో అలం క్లోరినేషన్ నీటి సరఫరా అమల్లో ఉండేదని ప్రస్తుతం ఫిల్టర్ షాన్, ఫిల్టర్ గ్యాస్ క్లోరినేషన్ పద్ధతిలో శుద్ధ జలాన్ని నెల రోజుల్లో అందించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రాయికల్ పట్టణంలోని 9,10,11. వార్డుల్లో నీటి కొరత తీర్చేందుకు పైప్ లైన్, బూస్టర్ పంపు, టాంకర్స్, బోర్ వెల్ ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అమృత్ పథకం అమలకు రాయికల్ పట్టణంలో స్థల సేకరణ చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాయికల్ పట్టణంలో 4 వాటర్ ట్యాంకులు ఉన్నాయని ఫిల్టర్ బెడ్ నుండి వాటర్ ట్యాంకులకు నీరు చేరేందుకు కొత్త పైప్ లైన్ కనెక్షన్ చేపట్టాలన్నారు. సమయం వృధా కాకుండా పాత పైప్ లైన్ ద్వారా రా వాటర్ పంపి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఇరిగేషన్ డి ఈ జలంధర్ రెడ్డి, ఏఈ లు ప్రసాద్, దీపక్, చంద్రకాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్, తలారి రాజేష్, పొన్నం శ్రీకాంత్, షాకీర్, నరేష్, రమేష్, గంగారెడ్డి, రాకేష్ నాయక్, రాజేష్, గుమ్మడి సంతోష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులు

# వేగవంతంగా పూర్తి చేయాలి

◆ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ గ్రౌండింగ్ పనులను గడువులోగా పూర్తి చేసుకోవాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 25 :** అభివృద్ధి పనులు వేగ వంతంగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ గ్రౌండింగ్ పనులను గడువులోగా పూర్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం బీర్ పూర్ మండల కేంద్రంలోని పీహెచ్ హెల్త్ సబ్ సెంటర్, బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలో ఇదిరమ్మ ఇండ్లు, తాళ్ళ ధర్మారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ,కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి హెల్త్ సబ్ సెంటర్ పలు నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బీర్ పూర్ మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ మరియు తాళ్ల ధర్మారం గ్రామంలో 20 లక్షల వ్యయంతో సబ్ సెంటర్, కొల్వాయి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షల

2లో

### ఉత్సాహంగా ఉల్లాసంగా అల్ఫోర్స్ హై స్కూల్

# “బ్లాసూమ్” వార్షికోత్సవ సంబరాలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 24 :** విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందించాలని తద్వారా సమాజంలో సముచిత స్థానాన్ని పొందుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని కిసాన్ నగర్ లో ప్రవేట్ మందిరంలో “బ్లాసూమ్” పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ హై స్కూల్ (కిసాన్ నగర్) పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా తల్లిదండ్రులను నిర్దేశించినటువంటి లక్ష్యాలను చేరుకొని సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచిస్తూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలో నేర్చుకున్న టువంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు మరింత దృష్టి సారింప చేసి, మార్పులు అనుగుణంగా వ్యవహరిస్తూ అగ్రభాగాన ప్రముఖంగా నిలవాలని కోరారు. పలు దేశాలైన ఆస్ట్రేలియా, కెనడా మరియు అమెరికాలో విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకుం టారని మయు

2లో

## నవోదయ పోటీ పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ

**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 25 :** బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలో శ్రీ రామ మాడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు నవోదయ పోటీ పరీక్షల్లో 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కోలుముల రమణ అభినందించారు. పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలో చదివి నవోదయలో సీట్లు సంపాదించడం చాలా సంతోషకరమన్నారు.

## దళితుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏవి...?



**మొదటి పేజీ తరువాయి...**అభివృద్ధిని ప్రోత్సహించాలి సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి . కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం ?1,65,000 కోట్లు , ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారు. మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలిఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలి అన్నారు.తెలంగాణ దేశ జిడిపిలో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అనిఎంపీ కేంద్రాన్ని నిలదీశారు.అలాగే బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలైకి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి అన్నారు.పెద్దపల్లిలో బిపిఓకేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని అన్నారు. చెన్నూరు లో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలి అన్నారు.ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలి ధర్మపురి మరియు రామగిరి కిల ప్రాంతాన్ని దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి స్పష్టం చేశారు.దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి పెద్దపల్లి ,మంచిర్యాలలలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి అన్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరగాలి, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలి అని ఆయన స్పష్టం చేశారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా అల్ఫోర్స్ హై స్కూల్ "బ్లాసూమ్" వార్షికోత్సవ సంబరాలు



**మొదటి పేజీ తరువాయి...**ఎప్పుడు కూడా దేశం అభివృద్ధి చెందాలనే తపనతో ఉంటారని మరియు ప్రతి విద్యార్థి కూడా వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొనడమే కాకుండా విజయం సాధించాలని మరి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని చెప్పారు.తల్లిదం డ్రులు కూడా వారి పిల్లలను ఎప్పటి కప్పుడు ఉత్సాహపరుస్తూ ముందుకు సాగాలని కోరారు. వేడుకలలో భాగంగా ఫలు పోటీ పరీక్షలలో నిలిచినటువంటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రద్శించిన టువంటి పలు సాంస్కృతిక కార్యక్ర మాలు,నాటికలు ఆలోచింప చేసాయి మరియు సబికులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 25 :** రంజాన్ పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం లోని ముస్లింలకు ప్రభుత్వం ఆధ్వర్యం లో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఇఫ్తార్ సందర్భంగా మొదట వివిధ రకాల పళ్ళ స్వీట్ తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేసి ముస్లింలు నమాజ్ చేసిన అనంతరం వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల రెవిన్యూ అధికారి సుజాత ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో కృష్ణ హరి, ఆర్ ఐ లు సంతోష్ , శ్రవణ్ ఎస్సై రమాకాంత్ లు ఏం సి డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, మర్రి నారాయణరెడ్డి, గణేష్ నాయక్ , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్, మైనార్టీ మండల అధ్యక్షులు రఫీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిళ్ళ లింగం గౌడు వంగ గిరిధర్ రెడ్డి , మర్రి శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్రెడ్డి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి , గంట బుచ్చాగౌడ్, ఎడ్ల రాజ్ కుమార్, సాయి ప్రేమ్ , మద్దుల పద్మారెడ్డి, పందిళ్ళ శ్రీనివాస్, ఇలియాస్ బాబా , పంచాయతీ కార్యదర్శిలు ప్రవీణ్, సంజీవ్ కృష్ణ యాదవ్ వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొని వివిధ గ్రామాల నుండి ఇఫ్తార్ విందులో పాల్గొనడానికి వచ్చిన ముస్లింలకు రంజాన్ ముబారక్ తెలిపారు.ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ముస్లిం కమిటీ సదరులు జహంగీర్ యాకూబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్ బాయి, ముస్లిం కమిటీ ప్రతినిధులు హైమద్ జాఫర్ షరీఫ్ లాల్ బాయి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జబ్బర్ హసన్ బాయ్ సాదుల్లా బాయి, యూసుఫ్ , గౌస్ బాయ్ , మజీద్, హాజీ బాబా , గౌసుద్దీన్ , అజ్జు , మూహీజ్ , వివిధ గ్రామాల ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** వ్యయంతో సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి లో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు నిర్మాణ దశలో ఉన్న పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. సారంగాపూర్ మండలంలో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ రెండు నెలల లోపు పూర్తి చేయాలని అలాగే తాళ్ల ధర్మారంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి వరకు పూర్తిచేయాలన్నారు. మరియు కొల్వాయి గ్రామం సబ్ సెంటర్ పనులను 20 రోజుల్లో లోపు పూర్తిచేయాలని లక్ష్మీదేవి పల్లిలోని గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ఏప్రిల్ నెల చివరి నాటికి నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం బీర్ పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామం లోని పలు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ స్థలాల పనుల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం మాత్రమే నిర్మించుకోవాలని నిర్మించుకున్న వారికి మాత్రమే దశల వారీగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలో ఉన్న పనుల వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు



ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ మధన్ మోహన్, డిఈ మిలిందు హౌసింగ్ డిఈ, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శం....ధర్మబిక్షం సేవాభావం

**-మార్చి 26...తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మబిక్షం వర్ధంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ఆయన స్వాతంత్ర్య సమర యోధులు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు. నిజాం వ్యతిరేక ఉద్యమ కారులు. నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ప్రజా మద్దతుతో ఎన్నికై, అత్యంత సామాన్య జీవితంగడిపిన అసామాన్య నాయకులు. ఆయనే బొమ్మగాని ధర్మబిక్షం.. బొమ్మ గాని ధర్మబిక్షం యువకుడిగా విద్యార్థి నాయకులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు. ఆర్య సమాజ్ బాధ్యులు. ప్రజా జీవితమే పరమావధిగా ఆజన్మ బ్రహ్మచారిగా గడిపిన ఆదర్శ నాయ



కులు. సామా జిక సేవకునిగా, గ్రామీణ పేదల హక్కుల కోసం పోరాటం, యువత, విద్యార్థులు అసంఘటిత కార్మికుల సంఘటితం, పేదలకోసం భూమి, ఇళ్ళు కొనుగోలు లాంటి కార్యక్రమా లలో అకుంఠిత కార్యదీక్ష, అంకిత భావంతో నిరంతరం అవిశ్రాంతంగా కృషి చేశారు.ఆయన నల్లగొండ జిల్లాలోని మునుగోడు మండలం, ఊకొండి గ్రామంలో బొమ్మగాని ముత్తి లింగయ్య గౌడ్, పద్మ దంపతులకు 1922 ఫిబ్రవరి 15లో జన్మించారు. బొమ్మ గాని ధర్మబిక్షం తండ్రి చిన్న వయస్సులో సూర్యాపేటకు వచ్చి స్థిరపడ్డారు. ధర్మభిక్షం సూర్యాపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే జాతీయ భావాలు అలవరుచు కున్నారు. నిజాం పట్టాభిషేక రజతోత్సవాల సందర్భంగా పాఠశాలలో ఉత్స వాలు జరపాలన్న ప్రధానోపాధ్యా యుడి ఆదేశాలను వ్యతిరేకించి తోటి విద్యార్థులతో కలిసి బహిష్కరించారు. సామాజిక రుగ్మతలపై పోరాడటం కోసం తన సహ విద్యార్థులకు శిక్షణనివ్వటానికి విరాళాలు సేకరించి ఒక వసతి గృహం ఏర్పాటు చేశారు.సోవియట్ సోషలిస్ట్ విప్లవం, భారత దేశంలో జరిగిన అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు నల్గొండ జిల్లాలో మొదటి కమ్యూనిస్ట్ సెల్‌ను స్థాపించడానికి ధర్మభిక్షంను ప్రేరేపించాయి. అలా 1942లో సీపీఐలో చేరి,కమ్యూనిస్టు పార్టీతో అనుబంధాన్ని ఏర్పరచుకుని, ధర్మభిక్షం పార్టీలో పనిచేస్తూనే పాత్రికేయులుగా తెలంగాణలోని నాటి ప్రముఖ పత్రికలైన మీజాన్, రయ్యత్, గోల్కొండల్లో పనిచేశారు. నిజాంపై సాయుధ పోరాటం మొదలైన తర్వాత తుపాకి చేత బట్టి యుద్ధరంగంలోకి దిగారు. సాయుధ పోరాటాన్ని విస్తరింప జేశారు. దేశ్‌ముఖ్ వ్యతిరేక పోరాటంలో భాగంగా పేరుమోసిన భూస్వామి విస్నూరు రామచంద్రా రెడ్డికి వ్యతిరేకంగా ధర్మభిక్షం విద్యా సంస్థల్లో నిరవధిక సమ్మెను నిర్వహించి, ఏడాది న్నర పాటు అజ్ఞాత జీవితం గడిపారు. స్వాతం త్ర్యం అనంతరం 1952లో తొలిసారిగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు సూర్యాపేట నియోజక వర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు 1957లో నకిరేకల్ నుండి, 1962లో నల్గొండ నుండి ప్రాతినిధ్యం వహించారు. 1991 లో, 1996లోనూ ఆయన ఎంపీగా నల్గొండ లోకసభ నియోజక వర్గం నుండి విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. 1996 లో 11వ లోక్‌సభ ఎన్నికలలో నల్లగొండ నుండి 480 మంది ఫ్లోరైడ్ బాధితులు పోటీ చేసినప్పటికి ఆయన 76 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చివరి వరకు పోరాడారు.

# హ్యాండ్ బాల్ క్రీడలో రాణించి, ఆర్మీ ఆర్టిలరీ ఉద్యోగం సాధించాడు

## -పలువురి అభినందనలు అందుకున్న జైనపురం వంశీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 25 :** హైదరాబాద్ ఆర్మీ ఆర్టిలరీ సెంటర్లో ఇటీవల నిర్వహించిన ఆర్మీ సెలక్షన్స్ లో జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం గుల్లకోటకు చెందిన జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ క్రీడాకారుడు జైనపురం వంశీ స్పోర్ట్స్ కోటాలో ఆర్మీ ఆర్టిలరీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. పాఠశాల స్థాయి నుండే విద్యతో పాటు హ్యాండ్ బాల్ క్రీడపై ఉన్న ఆసక్తి తో రాణించి జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడం పట్ల జైనపురంవంశీ ని పలువురు అభినందించారు. గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో విద్యా భ్యాసం చేస్తున్న వంశీ కి హ్యాండ్ బాల్ క్రీడపట్ల ఉన్న మక్కువను గుర్తించిన పిఈటి శ్రీనివాస్ అత న్ని ప్రోత్సహించి హ్యాండ్ బాల్ క్రీడాకారుణిగా తీర్చిదిద్దడంతో జాతీయ స్థాయిలో జట్టుకు కెప్టెన్‌గా ఎదిగాడు. డిసెంబర్ 2018 లో హర్యానారాష్ట్రం హిప్సర్ లో జరిగిన64 వ,ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. తిరిగి 2019 లో 65 వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటిల్లో గోల్డ్ మెడ ల్ సాధించి అనంతరం జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ జట్టుకు సారథ్యం వహించి తన ప్రతిభ ను చాటుకున్నాడు. 2022 లో స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ఎస్ఏఐ హాస్టల్ కి ఎంపికయ్యా డు.15 సార్లు రాష్ట్ర స్థాయి పోటీ ల్లో పాల్గొని 6 సార్లు పథకాలు సాధించారు.2023 - 2024 లో రాజస్థాన్ లో హ్యాండ్ బాల్ అసోసి యేషన్ అఫ్ ఇండియా నిర్వహించిన జూనియర్ నేషనల్ పోటీల్లో పాల్గొన్నారు.20 24 -25 లో 53 వ సీనియర్ నేషనల్ పోటీల్లో పాల్గొన్నాడు. ఇంతింతై వటుడింతై అన్నట్లు జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ క్రీడా కారుడి గాఎదుగుతూ వంశీ తన క్రీడా ప్రస్తానాన్ని కొన సాగించాడు. చివరకు స్పోర్ట్స్ కోటాలో ఆర్మీ ఆర్టిలరీ ఉద్యోగం సాధించి పాఠశాలకు గురువుల కు,తల్లి దండ్రులకు, గ్రామానికి పేరుతెచ్చాడు. ఉద్యోగం సాధించి న క్రీడాకారుడు జైనపురం వంశీ ని తల్లిదండ్రులతో పాటు మాజీ వెల్గటూర్ మండల పరిషత్అధ్య క్షులు పొనుగోటి శ్రీనివాసరావు, సానా యాదిరెడ్డి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులువద్లూరి రాజేందర్, కార్యదర్శి జిట్టవేణి శ్రీను, ట్రెజ రర్ కలిగేటి శ్రీనివాస్, జైంట్ సెక్ర టరీ జెట్టిపెల్లి అశోక్,పుర ప్రము ఖులు ముదిగంటి రమణారెడ్డి,ఒజ్జెల మహేష్, సీనియర్ క్రీడా కారులు బాస మహేష్, సాయికు మార్, మౌనిక,సన,గ్రామ ప్రజలు అభినందించారు.తనఎదుగుద లకు సహకరించిన ప్రతి ఒక్కరికి వంశీ కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం

# నూతన అధ్యక్ష కమిటీ ప్రమాణ స్వీకారం




**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి మార్చ్ 25 :** విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఉదయం మనుమయ సంఘం భవనం లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అయిలా సత్యం జిల్లా ప్రధాన కార్య దర్శి సంకోజు వెంకటరమణ హాజరై నారు.జిల్లా నాయకులు నూతన అధ్యక్ష కమిటీని ప్రమాణస్వీకారం చేయించారు నూతన విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి ఉపాధ్యక్షులుగా ఎదులాపురం కుమార్ కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ కోశాధికారిగా మద్దెనపల్లి స్వామి మరియు కార్యవర్గ సభ్యులుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అయిలా సత్యం జిల్లా కార్యదర్శి సంకోజు వెంకటరమణ రాష్ట్ర నాయకులు కొడిమ్యాల వెంకటస్వామి నూతన అధ్యక్షులు కార్యవర్గాన్ని ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా విశేషణ జిల్లా నాయకులను నూతన కార్యవర్గం ఘనంగా సన్మానం చేసింది.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం వడ్రంగి కార్మికులకు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు .అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. తమను ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మ్యాడపు అశోక్ ,కోడిమ్యాల వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి, దేశరాజ్ అంజయ్య, మీడపు శ్రీనివాస్ వేణుగోపాల్ మట్టెల గంగాధర్,అందే మారుతి , శ్రీనివాస్ లక్ష్మణ్ మాణిక్యం కృష్ణమూర్తి , అందే శ్రీనివాస్, వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ మనుమయ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ రిజర్వేషన్లను అసెంబ్లీలో ప్రకటించడం వాటికి చట్టబద్ధత కల్పించడం అభినందనీయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూడూరి శోభన్, ప్రధాన కార్యదర్శి సాతరాజు లక్ష్మీరాజ్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేయడం వల్ల దళితుల భవిష్యత్తు బాగుపడుతుందని దీంతో ప్రభుత్వానికి ఎప్పటికీ మేము రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపెల్లి రాజయ్య, నవదీప్ బదనపల్లి శంకర్, నలువాల బుజ్జయ్య. ప్రవీణ్,నితిన్, శాతరాజు ధర్మయ్య, రాజయ్య, ఆదిత్య, నవదీప్, మల్లేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 25 :** మండలంలోని వెల్లుల ఎల్లమ్మ దేవాలయాల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము రూ. 41883, మిశ్రమ వెండి12గ్రాములు, 100మిల్లీ గ్రాముల బంగారం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపులో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, గుంటుక కేశవ్,కే.రవి,మేత రత్నం పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## -ఇబ్రహీంపట్నం మండల మాజి ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (25) :** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ చిప్ విఫ్ అది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్ అన్నారు. మంగళవారం దేవేంధర్ విలేకరులతో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అదికారం లోకీ రావడం కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి శ్రమించి ప్రభుత్వం ఎర్పాటులో అది శ్రీనివాస్ పాత్రతో పాటు,ప్రభుత్వం కు చేదోడు వాదోడుగా ఉంటు అభివృద్ధి కోసం తనవంతు అహర్నిశలు కృషి చేస్తున్నారని, బిసి నాయకుడిగా 30 సవత్సరాల నుండి ప్రజలలో తిరిగి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అలాంటి వ్యక్తి కి మంత్రి వర్గంలో చోటు ఇస్తె బిసీలకు గౌరవం లభిస్తుందన్నారు. అదిష్టానం పునరాలోచన చేసీ అది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మాజీ ఎంపీపీ దేవేంధర్ కోరారు.

# నవోదయ గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికీ చెందిన తరి లవన్,జంబుక అకృతి,బర్మ అక్షిత్ అనే విద్యార్థులు నవోదయ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత సాధించారు. ఈమేరకు వేములకుర్తి లోని న్యువిజన్ కాన్వెంట్ స్కూల్ లో చదువు తున్న తరి లవన్ తో పాటు అకృతి, అక్షిత్ లు ఇదే పాఠశాలలో చదివిన పుర్వవిధ్యర్దులు కాగ నవోదయకు ఎంపికైన విధ్యర్థుల కు,వారి తల్లిదండ్రులకు కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి,పలువురు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి



**చురకలు విలేకరి,జగిత్యాల, మార్చి 25 :** సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే,ఆయన సతీమణి సావిత్రీ భాయి పూలే లకు భారత రత్న ప్రకటించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన బీసీ జేఏసీ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.మహాత్మా బిరుదు దేశంలో అన్నింటికన్నా చాలా గొప్పదన్నారు.దీనికి దేశ వ్యాప్తంగా ప్రజలు పూలే,గాంధీజీకి మాత్రమే ఇచ్చారన్నారు.పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని,అలాగే తెలంగాణ అసెంబ్లీలో సైతం ఏకగ్రీవంగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు.. ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి మారిశెట్టి ఆశోక్,,మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు,తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా మూడవ మహాసభ సన్నాహక సమావేశం



చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 25 : టీయూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లాశాఖకు త్వరలో జరగబోయే మూడవ మహాసభకు సంబంధించిన సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కార్యాచరణ,నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన కమిటీ నియమించారు. ఈ కమిటీలో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు 9 మంది ప్రధాన పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుల వారి అనుకూల సమయం కేటాయించడం గురించి జిల్లా నాయకత్వం వారిని సంప్రదించి మహాసభ తేదీని ఖరారు చేయడానికి ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులుచీటీ శ్రీనివాసరావు, ఏ.ప్రదీప్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జె, సురేంద్ర కుమార్, రాగుల గోపాల చారి, నక్క లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాలకు చెందిన ప్రెస్ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**-నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 : రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ నివాసంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎల్ రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు తీవ్రంగా నష్టపోతే ఏఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరకు వెళ్లి పరామర్శించి భరోసా కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై మండిపడ్డారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై బి.ఆర్.ఎస్ పార్టీ అసెంబ్లీలో మాట్లాడితే దాటవేసే ధోరణిలో ఉన్నారే తప్ప సమాధానం ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు విపరీతంగా పెరిగాయని, కాంగ్రెస్ 16 నెలల పాలనలో 1లక్ష 58 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇంత స్వల్పకాలంలో ఈ స్థాయిలో అప్పులు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారని, ఏ గ్రామానికి వెళ్లిన మాకు రుణమాఫీ జరగలేదని చాలా మంది రైతులు చెబుతున్నారని, ప్రభుత్వం మాత్రం అందరికి ఇచ్చామని చేతులు ఎత్తేసినట్లు కనబడుతుందన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు వెళ్లి పరిశీలిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఏఒక్కరు రైతుల దగ్గరకు వెళ్లడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల సాగు నీరు సరిగ్గా అందక, విద్యుత్తు సరిగా లేకా లక్షలాది ఎకరాల పంటలు ఎండిపోయిందన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. అనంతరం మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయని, వడగండ్ల వాన వల్ల పంట నష్టం జరిగిందని, రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశారని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని అన్నారు. హైదరాబాదులోని ఎంఎంటీఎస్ హత్యాచార ఘటన చాలా దురదృష్టకరమని, రాష్ట్రంలో అందాల పోటీలు కాదు మహిళలకు భద్రత కల్పించాలన్నారు. శాసనమండలిలో సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉండగా మైక్ కట్ చేయడం మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తున్నారడానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చివరి క్షణాల వరకు ప్రజలకు సేవలందిస్తా

**-ప్రజాప్రతినిధిగా అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడ్డా**

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 : చివరి క్షణాల వరకు ప్రజలకు సేవలందిస్తానని, ప్రజాప్రతినిధిగా అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడ్డాడని పట్టభద్రుల ఎమ్మెల్సీటి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు ప్రజా ఆస్తులను సంరక్షించడం బాధ్యత అని అన్నారు. ఎస్సారెస్పీ నిర్మాణదశలో ధరూర్ గ్రామం నుండి సేకరించిన 200 ఎకరాల భూములు జగిత్యాలకు వరంగా మారయని, ప్రజాజీవితంలో అడుగు పెట్టినప్పటి నుండి జగిత్యాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజా ఆస్తులను రక్షించానన్నారు. ధరూర్లో ప్రభుత్వభూములను పరిరక్షించడంతో జగిత్యాల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం నిర్మించుకోవడం జరిగిందని, దేవాదాయ శాఖ ఆస్తులను కాపాడటం ప్రధానం భావించానని, ప్రజలు దేవుడిపై భక్తితో ప్రభుత్వ సహకారం లేకుండా రామాలయం నిర్మించారని, భూములు అన్యాక్రాంతం కాకుండా ఉద్యమించానన్నారు. నర్సింగపూర్లో వందలాది ఎకరాలు గతంలో కొంత మంది అనర్హులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కాజేసిన భూములను రక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ధరణిని ఆసరాగా చేసుకొని కొంతమంది సర్వే నంబర్ 437,251లలోని భూములను అనర్హులు నమోదు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన భూముల వివరాలు తెలుపాలని జనవరి 18న జిల్లా కలెక్టర్ లేఖ రాశావని, ఏడాది తర్వాత సర్వే 437కు సంబంధించిన వివరాలు మాత్రమే అందించారని, 251 సర్వే నంబర్ లోని భూముల వివరాలు అందించాల్సి ఉందన్నారు. అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. ప్రజా ఆస్తులను పరిరక్షించాననే ఆత్మ సంతృప్తి మిగిలిందని, భవిష్యత్తులో పొరపాట్లు జరగకుండా అక్రమణదారులు చర్యలు తీసుకోవాలని, నర్సింగపూర్ ప్రభుత్వ భూములు జగిత్యాలకు వరమని, భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కల్లెపెల్లి దుర్గయ్య, రాధాకిషన్, ఎంఏ. బారీ, గుండా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలేజర్స్‌ను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (25) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ని సహకారసంఘం పర్టిలేజర్స్, అగ్రోస్ లో ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ క్రయ విక్రయాలకు సంబదిత వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి డివిజన్ కార్యదర్శిగా మార్గం గణేష్



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మార్చ్ 25 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల్లి శంకర్ జాతీయ బిసి సంక్షేమ నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా మెట్టుపల్లి డివిజన్ కార్యదర్శిగా మార్గం గణేష్ ని నియమకైనా సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు,గంగోని సురేష్, సాదుల్ల అంజయ్య ,జిందం ప్రతాప్ ఆవుల శ్రీకాంత్ ,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించాలి

**-సంతాపం వ్యక్తం చేస్తూ క్రొవ్వత్తుల ర్యాలీ**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందడం బాధాకరమని జగిత్యాల అర్బన్ రూరల్ పాస్టర్స్, సువార్తికుల అసోసియేషన్ తెలిపింది. ప్రవీణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..ప్రవీణ్ పగడాల క్రీస్తుయేసు యొక్క మంచి సైనికుడన్నారు. క్రీస్తు సువార్త, సత్యం కోసం పోరాటం చేసిన,రోషం కలిగిన దైవ సేవకుడన్నారు. సత్య అన్వేషణలో భాగంగా విమర్శలకు , మంచి వాతావరణంలో చర్చ వేదికల ద్వారా చక్కగా విశ్లేషణాత్మ కంగా వారి గ్రంథాలలో నుండి జవాబులు చెప్తూ ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీస్తు సత్యాన్ని ప్రకటించాడు. రక్షణ టీవీ ఛానల్ ద్వారా ప్రవీణ్ చేసిన సువార్త సేవ చాలా అమూల్యమైనదన్నారు. రాజమండ్రిలోని దివాన్ చెరువు వద్ద బైక్ యాక్సిడెంట్ జరిగి ప్రవీణ్ చనిపోయాడని వార్తలు వస్తున్నాయి..కానీ చనిపోయిన అతని శరీరముపై ఉన్న గాయాలను చూస్తే హత్య చేసి ఉంటారనే అనుమానం కలుగుతుందన్నారు..ఎందుకంటే కొంతమంది గతంలో ప్రవీణ్ ను చంపుతానని బెదిరింపు కాల్స్ కూడా చేశారన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ పోలీసులు నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. రోజు రోజుకు క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అడ్డుకోవాలని,ప్రత్యేక చట్టం తీసుకొని రావులని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో అసోసియేషన్ నాయకులు,పాస్టర్లు పాల్గొన్నారు.

# నేడు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్

**-నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ రాక**
**-కశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఐఎం నేతలు**




**చురకలు ప్రతినిధి, కరీంనగర్, మార్చి 25 :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈరోజు బుధవారం నగరంలోని కాశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్ లో ఎంఐఎం పార్టీ ద్వారా దావతే ఇఫ్తార్ తో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్యాలయం దారుసలాం లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఆపార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఐబీఏ గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దావతే ఇఫ్తార్ కార్యక్రమ ఏర్పాట్లను తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు చేస్తున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతిఒక్కరికి ఆహ్వానం ఉందని, ఉమ్మడి జిల్లాకు చెందిన, కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో, సుమారు 4వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 4:30గంటల ఐబీఏ గార్డెన్ చేరుకొని మౌలాన బయాన్ ఉంటుందన్నారు. అనంతరం ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ చేసుకొని, ఇదే ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజన ఏర్పాట్లను చేశామన్నారు. కావున కరీంనగర్ పట్టణ ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని గులాం అహ్మద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, అలిబాబా, అజర్, అబ్దుల్లా ఖాన్ వివిధ డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అసిమ్, సాజిద్ మాజిద్, కాజం ఖాన్, బాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మతి స్థిమితం లేని మహిళను హైదరాబాద్ తరలింపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :** మతిస్థిమితం లేని మహిళను హైదరాబాద్ లోని అమ్మానాన్న ఆశ్రమానికి తరలించడం జరుగుతుందని సఖి కేంద్ర ఇన్చార్జి ధారవేన స్వప్న తెలిపారు.మతిస్థిమితం లేని మహిళ భద్రత గురించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందచేసిన మంథని వెంకటేశ్వర్లు, అయిత లక్ష్మీనరసయ్య, బొబ్బిలి సత్యనారాయణ లేక మేరకు జిల్లా కలెక్టర్ ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న మతిస్థిమితం లేని మహిళ గురించి సమాచారం తెలుసుకుని ఆమెకు తగిన న్యాయం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావ్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి సఖి కేంద్రం సిబ్బందికి కేసును అప్పగించడం జరిగింది కావున సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న 25న ఎంబి గార్డెన్ పక్కన ఉన్నటువంటి మతిస్థిమితం లేని మహిళ దగ్గరికి వెళ్లి ఆమె పరిస్థితి దయనీయంగా ఉండడం గమనించి సఖి సిబ్బంది సఖి కేంద్రం నిర్వాహకురాలు దారవేని స్వప్న, ఐటీ శ్రీనివాస్,సెక్యూరిటీ సందీప్ ,మల్టి పర్పస్ వర్కర్ కవిత, మరియు ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, పెద్ద పెల్లి పోలీస్ స్టేషన్ ఉమెన్ పి సి. సుజాత శ్రీలతలు మరియు సేవాభావం కలిగిన పరమేశ్ ఇంకా చుట్టుపక్కల వాళ్ల సహకారంతో సఖి సిబ్బంది ఆమెకు స్నానం చేపించి, కొత్త దుస్తులు వేసి, టిఫిన్ చేయించి ఆమెను హైదరాబాదులో ఉన్నటువంటి అమ్మానాన్న ఆశ్రమంకు పంపించడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, పెద్దపల్లి సఖి కేంద్రం అత్యవసర వాహనంలో తీసుకు వెళ్లడం జరుగుతుంది. మతిస్థిమితం లేని మహిళను చూసి చెలించి ఆమెను అమ్మానాన్న ఆశ్రమానికి తీసుకు వెళ్ళడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆశ్రమంలో ఆమెకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని తెలియజేస్తున్నాను.

## తహాశీల్దార్‌ను సన్మానించిన ముస్లిం మైనారిటీ నాయకులు



**చురకలు ప్రతినిధులు ఎల్లారెడ్డిపేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండల తహాశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుజాతను ముస్లీం మైనారిటీ నాయకులు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసి శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె చాంద్ పాషా, మాజీ మండల్ కోఆప్షన్ సభ్యులు జబ్బర్ ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు ఆర్ఎంపి వైద్యులు హైమద్ తహసీల్దార్‌ను అబినందనలు తెలిపారు.

## క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :**
ఇటీవల హుజురాబాద్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి కిట్సోజన్ 2025 పోటీల్లో మంథని జెఎన్టియు రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర జట్టు ద్వితీయ స్థానం దక్కించుకుంది. అలాగే షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగం లోను రెండవ బహుమతి కైవసం చేసుకున్నారు. విజేతలను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్బీ విష్ణువర్ధన్ ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తుతో జరిగే టోర్నమెంట్లో గెలిచి కళాశాలకు పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ గళం అవార్డ్సలకు దరఖాస్తులకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి.ఎస్.ఎస్. ఎస్). వారి ఆధ్వర్యంలో,విశ్వవసు నామ సం? ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, ఉభ య తెలుగు రాష్ట్రాలలోని . కవులకు, రచయితలకు, గాయకులకు, కళాకారులకు గద్దర్ గళం అవార్డ్స తో పాటు,పలు రంగాలలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు, పండితులకు, సంగీత, సాహిత్య, నృత్య, చిత్రలేఖన, శిల్ప, జానపద, మిమిక్రీ, ఇంద్రజాల, హరికథ, బురక్రథ, ఒగ్గుకథ, కోలాటం విద్య, వైద్య రంగాలలో సేవలందిస్తున్న వారికి. జాతీయస్థాయి మానవత వెలుగు అవార్డ్స - 2025 .ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్ డాక్టర్,సురభి శ్రీధర్ తెలిపారు. ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకునేవారు.ఏప్రిల్ 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని. మరిన్ని వివరాలకు8977748838 నెంబర్‌ను సంప్రదించగలరని సురభి శ్రీధర్ (గోదావరిఖని) తెలిపారు.

## రెడ్డబోయిన గోపిని సన్మానించిన మండల ముదిరాజ్ సంఘం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీ పెరుమాండ్ల అంజయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపిని మంగళవారం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పరుస సత్తయ్య కోశాధికారి బాల నర్సు సలహాదారుడు దేవయ్య నారాయణ సత్తయ్య నాంపల్లి లింగం ఎల్లం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జర్నలిస్టులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మంగళవారం వెళ్లి ఆహ్వానించారు.జర్నలిస్ట్ ల ఆహ్వానం మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సుముఖత వ్యక్తం చేశారు,

# క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు

**-కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత**
**-అన్నగా అండగా ఉంటానని భరోసా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :** "సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని పలిమేల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్‌తో బాధపడుతూ... హైదరాబాద్ లోని స్పర్శ హాస్పిటల్ చికిత్స పొందుతు న్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటి కప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి శ్రీధర్ బాబు ధైర్యం చెప్పారు.

# కుల మతాలకు అతీతంగా కలిసి ఉండాలి

**చురకలు విలేఖరి,హుజూరాబాద్, మార్చి, 24 :** ఒకరి పండుగకు ఒకరు శుభాకాంక్షలు చెప్పుకోవాలి మనమందరము కలిసి ఉండాలి కులాలు మతాలు వేరైనా మనమందరం ఒకటే అని గంగా జమున తహిసిబ్ అనడానికి ఈ ఒక కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది ఇప్పుడు రంజాన్ ఉపవాసాలు జరుగుతున్నాయి కనుక రంజాన్ ఉపవాస సందర్భంగా హిందూ ముస్లిం ఐక్యత చాటి చెప్పడానికి ఈరోజు హిందూ ముస్లిం సిక్కు ఒకటని చెప్పడానికి ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గంగాజమున తహసి బ్ అనే పేరుతో ఈరోజు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఏ రవికుమార్ మేనేజర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి బిక్షపతి వీరందరికీ రంజాన్ ఉపవాసం సందర్భంగా కలిసి ఈరోజు వీరికి రుమాల్ శాలువా ఖజుర పండు అందజేసి వారికి మా రంజాన్ పండుగ



కానుకగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు జగన్ మోహన్ రెడ్డి మహమ్మద్ అబ్దుల్ బారి మహమ్మద్ సలావుద్దీన్ మహమ్మద్ ఇలియాస్ మహమ్మద అష్రాఫ్ మొహమ్మద్ అహ్మద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సంఘ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలి

**-టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్**



**చురకలు విలేఖరి,హైదరాబాద్, మార్చి, 24 :** న్యాయం కోసం కేసులను వాదించే న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టుకు చెందిన న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశావికంగా దాడి చేసి హత్య చేయడం హేయమైన చర్య అని, న్యాయవాదిపై హత్యకు పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమూర్తులపై, న్యాయవాదులపై ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు, హత్య ఉదంతాల ను దృష్టిలో ఉంచుకొని న్యాయవాదుల పరిరక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలులోకి తీసుకు రావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 :** ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్య సేవకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాసన మండలి సమావేశాలలో ఆర్ఎంపి, పిఎంపి సమస్యలు ప్రభుత్వం దృష్టికి మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారని, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య సేవకులేనన్నారు. గ్రామాలలో వారు సేవలతో పాటు వైద్య సూచనలు అందిస్తున్నారు, ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్య సేవకులు కరోనా సమయంలో గ్రామాలలో ప్రాథమిక చికిత్సలో కీలక పాత్ర పోషించింది ఆర్ఎంపి,పీఎంపీ వైద్య సేవకులని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జీవో 428 ద్వారా, ఆర్ఎంపి, పిఎంపిలను వైద్య సేవకులుగా గుర్తించి వారికి శిక్షణ ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల సమస్యలపై ఇటీవల శాసన మండలి సమావేశంలో మాట్లాడానని, ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుదారపు జ్ఞానేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందుపట్ల రాజేశం, ఎత్తిక్స్ చైర్మన్ కోలా మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల నాగరాజు, ఉపాధ్యక్షులు గుడిసె వెంకట్రాజాం, మేడిపల్లి మండల అధ్యక్షులు మురళి, కార్యదర్శి చిరంజీవి, జగిత్యాల జిల్లాలోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**-ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 25 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ 1.50000 రూపాయల చెక్కులను లబ్దిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి పందిర్ల లింగం. గిరిధర్ రెడ్డి, డైరెక్టర్ మండే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు, బండారి బాల్ రెడ్డి ఎడ్ల రాజకుమార్, గంట బుచ్చా గౌడ్ అంతెర్పుల గోపాల్, మైనార్టీ మండల సెల్ అధ్యక్షుడు రఫిక్, మాజీ వార్డు మెంబర్లు ద్యాగం నారాయణ, పందిళ్ళ శ్రీనివాస్, పుల్లయ్యగారి, తిరుపతి గౌడ్, గంట వెంకటేష్ గౌడ్ , బింగి మల్లేశం, మిరియాల్ కార్ చందు. దీటీ బాలయ్య,సోషల్ మీడియా కన్వీనర్ రాజ్ కుమార్ ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన మహిళా పొదుపు సంఘం ఏర్పాటు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 25 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూర్ లో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళ పోరండ్ల సమితి ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమితి అధ్యక్షురాలు విజయలక్ష్మి , ఘనకులు హేమలత, శ్రీలత పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు గుంటి వెంకటేష్ , శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య ఉపాధ్యక్షులు చల్ల లక్ష్మణ్ మరియు పాలకవర్గ సభ్యులు అందరూ పాల్గొని మహిళ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘానికి శ్రీ భవాని మహిళా పొదుపు సంఘం పేరు నిర్ణయించడం జరిగింది, మహిళా సంఘానికి అధ్యక్షురాలుగా చౌదరి దేవేంద్ర ఉపాధ్యక్షురాలుగా సిరిసిల్ల స్వప్న పాలకవర్గ సభ్యులు గా గుడిపాటి సరోజ, పుట్ట పద్మ ,పల్లె కవిత ,చిందం విజయ ,పంబల స్వప్న ,సింగిరెడ్డి సంధ్య, సింగం సాగరిక ,బుర్ర రాణి, చల్ల స్రవంతి కంచి పుడిజ్యోతి ఘనకురాలుగా సిరిసిల్ల రేణుక ను ఏకగ్రీవంగా సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగింది. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి పాటుపడతానని సభ్యులందరినీ సంఘంలో చేర్పించడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది.

## మంథనిలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 25 :** హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను దారుణంగా హత్య చేసిన సంఘటనపై నిరసన తెలుపుతూ మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు అందరూ కలిసి ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులను బహిష్కరించామని తెలిపారు. న్యాయ వాదులపై దాడులు జరగడంతో పాటు హత్యలకు పాల్పడుతున్నారని న్యాయవాదు ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తూ మంథని న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి,కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్ కాచే,రమేష్ బాబు,భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్,ఆర్ల నాగరాజు, సుభాష్, శ్రీనివాస్, వెంకటరామ్ రెడ్డి రాచర్ల రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**-ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 25 :** కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టాలని, ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఓ , రెవెన్యూ , ట్రాన్స్పోర్ట్ , అధికారులు మిల్లర్ల అసోసియేషన్, అదనపు కలెక్టర్ బిఎస్.లత తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై రివ్యూ నిర్వహించారు. యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.జగిత్యాల జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 424 వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో ఐకెపి ద్వారా 132 కేంద్రాలు,పిఎసిఎసి ద్వారా 291 కేంద్రాలు మెప్మా ద్వారా 1 కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, క్లీనింగ్ మిషన్లు వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు మొదలకు సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పంట కోతలు జరిగేటప్పుడు హార్వెస్టర్లతో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా డీఎం మార్కెటింగ్ అధికారి జితేందర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.కె ఒలంపియాడ్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అత్యధిక పతకాలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 24 :** విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా కీలకమని మరియు సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని మరియు వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు.జి.కె. ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో వార్షిక విద్యాప్రణాళికలో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తూ అందులో అత్యుత్తమంగా రాణించిన వారికి వివిధ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో గత నెలలో ఖ్యాతిగాంచిన పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించి నటువంటి జోనల్ స్థాయి స్మార్ట్ కిడ్స్ జి.కె. ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జోనల్ స్థాయిలో ఘన విజయాలు నమోదుచేసారని చెప్పారు. వి. ఆశ్రిత రెడ్డి, 4వ తరగతి, సి.హెచ్. సోహన్, 5వ తరగతి, పి. మయాంక్ రెడ్డి, 5వ తరగతి, సాగి శ్రీదాత్రి, 6వ తరగతి, యు. రితేష్, 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, ఇ. రాజ్ ఆరుష్ పటేల్, 10వ తరగతి, కె. తనీష్ రెడ్డి, 10వ తరగతి మరియు కె. రిషిక్, 10వ తరగతి జోనల్ స్థాయిలో మెడల్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కైవసం చేసుకున్నారని వారు చెప్పారు.అత్యధిక పతకాలతో ఘన విజయం కైవసం చేసుకునందుకు పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**-కొనుగోలు కేంద్రాలలో ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**-ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 25 :** యాసంగి సీజన్ నందు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, ప్రతి మండల పరిధిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనల పై సలహాలు అందించాలని, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల టోకెన్ విధానంలో ప్రణాళిక ప్రకారం పంట కోతలు జరిగేలా చూడాలని అన్నారు. రైతులంతా ఒకేసారి ధాన్యం తీసుకుని వచ్చి ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడాలని, ధాన్యము కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎప్పుడు దాన్యం తీసుకుని రావాలో షెడ్యూల్ రూపొందించి రైతులకు సమాచారం అందించాలని అన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ధాన్యం క్లీన్ చేయడం, ఆరబెట్టడం వంటి అంశాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, మొదలగు వసతులు కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకో వాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలని అన్నారు.వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు .వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీ లు ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసు కోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపుకు ఎక్కడైనా ట్రాక్టర్లను వినియోగిస్తే కేసులను నమోదు చేయడం జరుగుతుందని, లారీలలో మాత్రమే ధాన్యం తరలింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు పై ఫిర్యాదుల నమోదుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక నెంబర్ కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డి.ఎం. మార్కెటింగ్ ప్రకాష్, డి.సి. ఓ. రామకృష్ణ, వ్యవసాయ అధికారి రామారావు, తూనికలు కొలతల అధికారి రూపేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు







ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగంకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్